

## సీఎం సహాయనిధి ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు

మన్సూరాబాద్, అక్టోబర్ 2: ముఖ్యమంత్రి కేసీఆర్ సీఎం సహాయ నిధి ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని తెలంగాణ రాష్ట్ర షిప్స్, గోట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ దూదిమెట్ల బాలరాజుయాదవ్ అన్నారు. ఎల్బీనగర్‌కు చెందిన కె.భార్గవికి మంజూరైన రూ.34వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సోమవారం అందజేశారు.



## వినాయకుడి లడ్డూ.. రూ.3.35లక్షలు

మన్సూరాబాద్, అక్టోబర్ 2: హయత్‌నగర్ పరిధి వినాయక్‌నగర్ కాలనీలో విక్టరీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుడి లడ్డూను వేలం పాటలో కాలనీకి చెందిన వడ్డేపల్లి శ్రీశైలం నేత రూ.3.35లక్షలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు కమిటీ సభ్యుడు అత్తాపురం రాంచంద్రారెడ్డి, కమిటీ సభ్యులు అత్తాపురం శివశంకర్‌రెడ్డి, కళ్లెం అభిలాశ్‌రెడ్డి, సాయి మోహన్‌రెడ్డి, కొలను గౌతంరెడ్డి, వినయ్‌భూషణ్, పి. శివ, జాజుల అనిల్‌కుమార్‌గౌడ్, కళ్లెం మనికాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఖేలో ఇండియా సౌత్ జోన్ జాతీయ స్థాయికి హయత్‌నగర్ క్రీడాకారిణి బి.అక్షర



హయత్‌నగర్, అక్టోబర్ 2: జగద్గిరిగుట్టలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న హయత్‌నగర్‌కు చెందిన బి.అక్షర తమిళనాడులో జరిగే సౌత్ జోన్ జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు స్థానిక కోచ్ నీలేశ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని అక్షరను హయత్‌నగర్ గ్రామానికి పెద్దలు రాజు ముదిరాజ్, రామ్‌గోపాల్ యాదవ్, శ్రీనివాస్ ముదిరాజ్, హయత్‌నగర్ జడ్పీహెచ్‌ఎస్ పీఈటీ భాస్కర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఖోఖో అసోసియేషన్ సెక్రటరీ జయప్రకాశ్, జాయింట్ సెక్రటరీ ముత్యాల మహేందర్, క్రీడాకారిణి అక్షరను అభినందించారు.




పాత నేరస్తులతో ప్రమాణం చేయిస్తున్న సీఐ జలంధర్‌రెడ్డి

## నేరాల బాట వీడి ప్రశాంతంగా జీవించాలి

వనస్థలిపురం, అక్టోబర్ 2: పాత నేరస్తులు నేరాల బాటను వదిలి ప్రశాంతంగా కుటుంబంతో జీవించాలని వనస్థలిపురం సీఐ జలందర్ రెడ్డి అన్నారు. సోమవారం పోలీస్ స్టేషన్ పరిధిలోని పాత నేరస్తులను ముందస్తు చర్యగా హయత్‌నగర్ తాసీల్దార్ ముందు బైండోవర్ చేశారు. అంతకుముందు వారి చేత ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఎలాంటి నేరాలకు పాల్పడినా సహించేది లేదన్నారు.

## మద్యం విక్రయిస్తున్న మహిళపై కేసు

వనస్థలిపురం, అక్టోబర్ 2: అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఓ మహిళపై వనస్థలిపురం పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ జలందర్‌రెడ్డి వివరాల ప్రకారం. గాంధీ జయంతి రోజు సోమవారం తుల్జాభవానీ నగర్ కాలనీలోని ఓ కిరాణ షాపులో మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిసింది. దీంతో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన పోలీసులు షాపులో మద్యాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. షాపు యజమాని కొర్ర శిల్ప(40)పై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించారు.

# మహాత్ముడి జీవితాన్ని అనుసరించాలి



చైతన్యపురి డివిజన్ వికాస్‌నగర్‌లో మహాత్మాగాంధీ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న దేవిరెడ్డి కమలారెడ్డి

ఎల్బీనగర్ జోన్‌బృందం, అక్టోబర్ 2: జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సతీమణి దేవిరెడ్డి కమలారెడ్డి తెలిపారు. చైతన్యపురి వికాస్‌నగర్ కాలనీలో నిర్వహించిన మహాత్మాగాంధీ జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. గాంధీజీ మార్గాలైన శాంతి, అహింసా మార్గాల్లో ముందడుగు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ చైతన్యపురి డివిజన్ అధ్యక్షుడు తోట మహేశ్‌యాదవ్, నాయకులు సొంటి చంద్రశేఖర్‌రెడ్డి, శరత్‌చంద్ర, మహిళా నాయకులు శోభారాణి, జ్యోతి, జయశ్రీ, పావని, సంగీత, అనిత, నరేందర్‌రెడ్డి, సంతోష్ యాదవ్, కృష్ణ, గట్టు శ్రీనివాస్, రమణారెడ్డి, ప్రవీణ్, కిషన్, శ్రీనివాస్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

- లింగోజిగూడ మైత్రినగర్ కాలనీలో బీఆర్‌ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి బండి ప్రభావతి ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి, కల్యాణి, వెంకటమ్మ, పల్లవి, నవనీతా సురేశ్ తదితరులు పాల్గొన్నారు.
- కొత్తపేట డివిజన్ మోహన్‌నగర్ గ్రామంలో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మోహన్‌నగర్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొని మహాత్మాగాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం ప్రతినిధులు మల్లేశ్ గౌడ్, జగన్ యాదవ్, గోవర్ధన్ సింగ్, నాలికల నర్సింహ, మాణిక్ ప్రభు, వరికుప్పల సహదేవ్, చెరుకు ఈశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.
- బీఆర్‌ఎస్ చంపాపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కర్మన్‌ఘాట్, చంపాపేటలోని గాంధీజీ విగ్రహాలకు జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ దేవిరెడ్డి కమలారెడ్డి సుధీర్‌రెడ్డి, కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, బీఆర్‌ఎస్ ఎల్బీనగర్ ఇన్‌చార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ చంపాపేట డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజ్‌కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వర్, మహిళా వింగ్ అధ్యక్షురాలు శాగ రోజారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సుంకోజు కృష్ణమాచారి, రాష్ట్ర నాయకుడు ఓరుగంటి వెంకటేశం గౌడ్, కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ ధర్మకర్తలు గోగిరెడ్డి అంజిరెడ్డి, మేక సురేందర్ రెడ్డి, బీఆర్‌ఎస్ ఎల్బీనగర్ అధ్యక్షుడు రవిముదిరాజ్, మాజీ ధర్మకర్త చేగోని మల్లేశ్ గౌడ్, నాయకులు గౌరిదేవి రాజు, కొత్తపేట ప్రభాకర్, గూడూరు గౌతంరెడ్డి, సామ శ్రీధర్‌రెడ్డి, గోగు శేఖర్‌రెడ్డి, కనకేశ్వర్, భానుప్రకాశ్, విద్యాసాగర్, మాధవిరెడ్డి, రజిని, ఉమ, వసంతరెడ్డి, లక్ష్మి, రామ్, లక్ష్మణ్, దర్వేశ్ ఖాన్, ఎండీ ఖాదర్, హుస్సేన్ యాదవ్, గుమ్మడవెల్లి సాయికిరణ్, హబీబ్, మణిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.
- విజయపురి కాలనీలోని గాంధీ విగ్రహానికి మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న నివాళులర్పించారు.
- బీఆర్‌ఎస్ వనస్థలిపురం డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లగ్గోని శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి సేవాసమితి అధ్యక్షుడు సంజయ్‌కుమార్, బాదం జగదీశ్వర్, కిరణ్‌గౌడ్, సంతోష్, సాయి కమల్ పాల్గొన్నారు.
- హయత్‌నగర్ డివిజన్‌లోని గాంధీచౌక్, రాఘవేంద్రనగర్ కాలనీ, ఆర్టీసీ హయత్‌నగర్ డిపో–1లో గాంధీ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.
- మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి సహారాస్టేట్స్‌కాలనీ మొదటి గేటు వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మన్సూరాబాద్ డివిజన్ మాజీ అధ్యక్షుడు పోచబోయిన జగదీశ్‌యాదవ్, బీసీ సెల్ అధ్యక్షుడు రుద్ర యాదగిరి, సహారాస్టేట్స్‌కాలనీ మెయింటెనెన్స్ కమిటీ అధ్యక్షుడు కరణం శ్రీకాంత్, కోశాధికారి పేరువాల జగత్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు సయ్యద్ జానీ, కాలనీవాసులు వెంకటాద్రి, రామన్న గౌడ్, శీనయ్య, డాక్టర్ వెంకటేశ్వర్లు, గంగదాసు కృష్ణారెడ్డి, ప్రసాద్‌రావు, సురపురం రమేశ్, కంచర్ల రాకేశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- బండ్లగూడలోని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సథరన్ రీజియన్ కార్యాలయం ప్రాంగణంలో జీఎస్ఐ అడిషనల్ డైరెక్టర్ జనరల్ అండ్ హెచ్‌ఓడీ సీహెచ్.వెంకటేశ్వర్లు మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంశుమాన్ ఆచార్య, మహాపాత్ర, ఎంఎల్ దొర, ఎస్కే నాయక్, ఎస్.తారకేశ్వర రావు, జీజేఎస్ ప్రసాద్, అనూప్, ఉద్యోగ సంఘాల నాయకులు ఆదార్ల మహేశ్, మధిర సత్యనారాయణ, చంద్రయ్య, శ్రీనివాసరావు, మల్లేశ్, శ్రీకాంత్, సురేశ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.



చంపాపేటలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ ఎల్బీనగర్ ఇన్‌చార్జి ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, మాజీ కార్పొరేటర్ సామ రమణారెడ్డి



మహాత్మాగాంధీ స్ఫూర్తితో బంజారా మహిళా ఆర్గనైజేషన్ ఫౌండర్ డాక్టర్ ఆనంద, హరిప్రియారెడ్డి సంయుక్తంగా ఎల్బీనగర్ పరిధిలోని అనాథ పిల్లలకు అన్నదానం.. మన ఫౌండేషన్ ఆశ్రమంలోని చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందజేశారు.



సహారాస్టేట్స్‌కాలనీ మొదటి గేటు వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి తదితరులు

# రాజకీయ ప్రత్యర్థుల కుట్రలు నమ్మొద్దు

- నియోజకవర్గం అభివృద్ధిని ఎవరూ ఆపలేరు
- ఇసుక లారీల అడ్డా తొలగింపు ఖాయం
- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, చిత్రంలో పాల్గొన్న అధికారులు

హయత్‌నగర్, అక్టోబర్ 2: నియోజకవర్గంలోని రాజకీయ ప్రత్యర్థుల కుట్రలు, కుతంత్రాలను ఎట్టిపరిస్థితుల్లోనూ నమ్మకూడదని, నియోజకవర్గ అభివృద్ధిని ఎవరూ ఆపలేరని ఎంఆర్‌డీసీఎల్ చైర్మన్, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆటోనగర్‌లోని ఇసుక లారీల అడ్డా చుట్టుపక్కల 21 కాలనీవాసులు, లారీల అసోసియేషన్ నాయకులతో ఇసుక లారీల అడ్డా వద్ద ప్రత్యేకంగా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ.. ఆటోనగర్ ఇసుక లారీల అడ్డా వల్ల చుట్టుపక్కల కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఎట్టిపరిస్థితుల్లోనూ దీన్ని ఇక్కడి నుంచి బదిలీ అవుతుందన్నారు. మానవతా దృక్పథంతో లారీ అడ్డా తొలగింపునకు సహకరించాలని, టీఎస్ఐఐసీ నిబంధనలకు కట్టుబడి సౌకర్యవంతమైన స్థలానికి లారీల అడ్డాను మార్చబడుతుందన్నారు. అక్కడ ప్రాథమికంగా చిన్నచిన్న ఇబ్బందులు ఏర్పడినా వారికి తగిన సౌకర్యాలు కల్పిస్తామని హామీనిచ్చారు. రానున్న రోజుల్లో ఔటర్ రింగ్ రోడ్డు అవతలికి ఇసుక లారీలకు శాశ్వత స్థలం ఏర్పాటు చేయిస్తానని భరోసానిచ్చారు. ఇప్పటి వరకు తన మానిఫెస్టోలో ప్రకటించిన అంశాలను దశలవారీగా పరిష్కరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం రెవెన్యూ డివిజన్ అధికారి అనంతరెడ్డి, ఎల్బీనగర్ డీసీపీలు సాయిశ్రీ, శ్రీనివాస్, ఆర్టీఏ రఘునందన్, ఏసీపీలు భీంరెడ్డి, నవీన్‌రెడ్డి, సీఐ జలేందర్‌రెడ్డి, హయత్‌నగర్ మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వెంకటప్రసాద్‌శర్మ, మాజీ కార్పొరేటర్ తిరుమలరెడ్డి, బీఆర్‌ఎస్ హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్‌గౌడ్, ఉపాధ్యక్షులు ఏర్పుల దేవ ప్రసన్నకుమార్, గుజ్జ జగన్మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి యానాల కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు నక్క రవీందర్‌గౌడ్, లారీల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బి.నందారెడ్డి, యాదగిరి, రాంరెడ్డి, జగదీష్, శ్రావణ్, లక్ష్మణ్ రెడ్డి, శ్రీనివాస్, సుదర్శన్‌రెడ్డి, జలేందర్ రెడ్డి, సుధాకర్, ప్రవీణ్‌గౌడ్, సత్తిరెడ్డి, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.